పేదలకు సొంతిళ్లు.. అర్హులకు సంక్షేమ పథకాలు

- జగన్ ప్రభుత్వ లక్ష్యాలు
- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- ఖండవల్లిలోగడప గడపకూ..

పెరవలి: సంక్షేమ పథకాలు అందని అర్హులు, సొంతిల్లు లేని పేదలు రాష్ట్రంలో ఉండకూడదనేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని ఖండవల్లి గ్రామంలో శనివారం సాయంత్రం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖండవల్లి పంచాయతీ అభివృద్ధికి ఇక్కడి ప్రతిపక్ష నేతలు అడ్డు పడుతున్నారన్నారు. తన హయాంలో ఈ పంచాయతీ పరిధిలో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ద్వారా రూ.60 కోట్లు గ్రామస్తుల ఖాతాలకు అందించామన్నారు. గత తెలుగుదేశం హయాంలో ఈ స్థాయిలో ఈ పంచాయతీలో అభివృద్ధి జరిగిందా? అని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలసి గ్రామంలోని 380 మంది గృహాలకు ఎమ్మెల్యే వెళ్లి, ప్రజలను కలుసుకున్నారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు టొకే వెంకటేశ్వర్లు, పల్లేటి రవి, సొసైటీ అధ్యక్షుడు కుసుమే సూరిబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందా వెంకన్న, బీసీ నాయకులు బైెట్టి ఏడుకొండలు, వాసంశెట్టి గోవిందు పాల్గొన్నారు.


ఖండవల్లిలో ఓ ఇంటి వద్ద లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

క్రికెట్ టోర్నీలో విజేతకు ట్రోఫీ అందజేత

ఆడుదాం- ఆంధ్రా పోటీల్లో భాగంగా పెరవలి మండల స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన లంకమాలపల్లి జట్టుకు నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శనివారం సాయంత్రం ఖండవల్లి గ్రామంలో ట్రోఫీ అందజేశారు.

ఎమ్మెల్యే తలారికి కొవ్వూరు నేతల స్వాగతం

- దేవరపల్లి క్యాంపు ఆఫీసులో వైఎస్సార్ సీపీ శ్రేణుల సందడి

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును శనివారం కొవ్వూరు నియోజకవర్గంలోని పలువురు ఆ పార్టీ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కొవ్వూరు పట్టణం, మూడు మండలాల నుంచి భారీగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు దేవరపల్లికి తరలి వచ్చారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. పార్టీ కొవ్వూరు నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, కొవ్వూరు, చాగల్లు ఎంపీపీలు కాకర్ల నారాయుడు, మట్టా వీరాస్వామి, చాగల్లు జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయదుర్గ, నాయకులు గంద్రోతు సురేంద్రకుమార్, జుట్టా కొండలరావు, ముళ్లపూడి కాశీవిశ్వనాథం, ఉప్పులూరి సూరిబాబు, కంఠమణి రమేష్, గూడపాటి శివ, సుంకర రాయుడు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే తలారి ఆలయాల సందర్శన

వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆదివారం కొవ్వూరులోని పలు ఆలయాలను దర్శించి పూజలు చేస్తారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. విఘ్నేశ్వరస్వామి ఆలయం, శివాలయం, గ్రామదేవత కొవ్వూరమ్మ ఆలయాలను దర్శించుకోనున్నట్టు ఎమ్మెల్యే తలారి తెలిపారు. స్థానికంగా ఉన్న చర్చిలో నిర్వహించే ప్రార్థనలో కూడా పాల్గొంటానన్నారు.

24న పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

ఈ నెల 24న వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమావేశం కొవ్వూరులో నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రకటించారు. సమావేశంలో పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు. సమావేశానికి పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిధున్‌రెడ్డి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, మౌలిక వసతుల సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, గోపాలపురం నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ) హాజరవుతున్నట్టు తెలిపారు.


ఎమ్మెల్యే తలారికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ రత్నకుమారి, పార్టీ నాయకులు

మంత్రి వనితను కలిసిన ద్వారకా తిరుమల నేతలు


హోం మంత్రి వనితకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైఎస్సార్ సీపీ నేత రాజబాబు తదితరులు

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితను ఆ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు శనివారం మధ్యాహ్నం తాడేపల్లిగూడెంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్లలో తరలివెళ్లి ఆమెకు అభినందనలు తెలిపారు. పార్టీ నేతలు దాకారపు బంగారమ్మ, పసుపులేటి ఏసుబాబు, దాసరి ఏసురత్నం, ఉప్పల మునేశ్వరరావు, చెలికాని బుల్లియ్య, పోల్కంపల్లి అనిల్ బాబు, మల్లెపూడి నాగమణి, ఆచంట రాకేష్, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ తదితరులు వనితకు పుష్పగుచ్ఛాలు అందించారు. అలాగే బొండాడ వెంకన్నబాబుతో పాటు మరికొందరు వనితను కొవ్వూరులోని ఆమె క్యాంపు కార్యాలయంలో సాయంత్రం కలిశారు.

బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యధిక నిధులు

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- వడ్లూరులో శంకుస్థాపనలు


వడ్లూరులో బీసీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఉండ్రాజవరం: వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలో వడ్లూరు గ్రామంలో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించే బీసీ కమ్యూనిటీ హాల్‌కు, రూ.6 లక్షల వ్యయంతో నిర్మించే శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీల్లోని అన్ని ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు పలు పథకాలకు నిధులు కేటాయించారన్నారు. శంకుస్థాపన చేసిన రెండు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, సర్పంచ్ రఘుమండ తేజశ్రీ శ్రీనివాసు, వేంద్ర రమేష్, మల్లుల సత్యనారాయణ, కడలి శ్రీను, కట్టా శ్రీను, పెచ్చేటి పసలయ్య, రఘుమండ నాగరాజు, కడలి నాగేశ్వరరావు, శిల్ప రాంబాబు, వి.వీరయ్య, బూర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

- ఇద్దరి అరెస్టు, 80 లీటర్ల సారా స్వాధీనం

దేవరపల్లి: గోపాలపురం, నల్లజర్ల మండలాల్లోని రెండు గ్రామాల్లో నిర్వహిస్తున్న సారా తయారీ కేంద్రాలపై దేవరపల్లి ఎస్ఈబీ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఇరువురిని అరెస్ట్ చేసినట్టు సీఐ డి.సుధ శనివారం తెలిపారు. మండల కేంద్రమైన గోపాలపురంలో కర్రావుల రామలక్ష్మి వద్ద 45 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్ట్ చేశామన్నారు. అలాగే నల్లజర్ల మండలం తెలికిచర్లలో కోమటి రత్తయ్యను అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి 35 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ పట్టుబడిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

27న వాహనాల వేలం

దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు దేవరపల్లి స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు సీఐ డి.సుధ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డు తీసుకుని రూ. 5 వేల ధరావత్తు చెల్లించాలని ఆమె తెలిపారు. వేలంలో పాటను దక్కించుకున్న అదే రోజు వేలం సొమ్ముతో పాటు జీఎస్టీ కలిపి చెల్లించాలని సీఐ సుధ స్పష్టం చేశారు.

శ్రీవారి సేవలో జిల్లా జడ్జి వీర్రాజు

దేవరపల్లి: స్థానిక శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారిని శనివారం జిల్లా ప్రొటోకాల్ జడ్జి వై.వీర్రాజు దర్శించుకున్నారు. న్యాయమూర్తికి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం జడ్జికి వేద పండితులు వేదాశీర్వచనం అందించి, ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందజేశారు.

వెలగదుర్రులో గంగాలమ్మ జాతర

ఉండ్రాజవరం: గంగాలమ్మ జాతరను శనివారం మండలంలోని వెలగదుర్రు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆసాదుల నృత్యాలు, బ్యాండ్ మేళాల వాయిద్యాల సందడిలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. రజక సేవా సంఘం నాయకులు కాకరపర్తి పుల్లయ్య, అవిడి మారియ్య, కాకరపర్తి సుబ్బారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.